విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రీబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక
అనంతపురం శ్రీ సత్యసాయి 5
శనివారం 19 ఏప్రిల్ 2025

# వైసీపీ పాలనలో బీసీ నిధుల దుర్వినియోగం

## ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్

- హక్కుల సాధనం కోసం బీసీలు ఐక్యతను చాటుకోవాలి.. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్.
- బీసీలకు న్యాయం చేసిన మహనీయుడు స్వర్గీయ ఎన్టీఆర్ -ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్.



ధర్మవరం, ఏప్రిల్ 18 (అనంత ప్రభ)

హక్కుల సాధనం కోసం బీసీలు అందరూ ఐక్యతను చాటుకోవాలని, అప్పుడే సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని ధర్మవరం ఎమ్మెల్యే, ఆరోగ్య శాఖామంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని పోలా ఫంక్షన్ హాల్ లో మహిళ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలుగా నియమితులైన సంకారపు జయశ్రీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి, రాష్ట్రంలో బిసి సంఘము యొక్క ప్రాధాన్యతను వారు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి మంత్రితోపాటు కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శంకర్రావు, విశ్రాంత ఐపీఎస్ ఆఫీసర్ చిరంజీవి, జిల్లా అధ్యక్షులు నామాల శంకర్, రాష్ట్ర నాయకులు క్రాంతి కుమార్, ఏపీ స్వీట్స్ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ కమాతం కాటమయ్య, టిడిపి పట్టణ అధ్యక్షుడు పరీక్ష సుధాకర్ తదితరులు హాజరు కావడం జరిగింది. తొలుత జ్యోతి ప్రజలను చేసి సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హక్కులపై పోరాట ప్రతిభను చైతన్య పరచాల్సిన అవసరం నేడు ఎంతైనా ఉందని తెలిపారు. ఐక్యంగా ఉన్నప్పుడే ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి సంఖ్యాబలం పెంచుకునే అవకాశం ఉంటుంది అని వారు స్పష్టం చేశారు. చట్టసభల్లో బీసీల గురించి ప్రస్తావించిన మహనీయుడు కీర్తిశేషులు నందమూరి తారకరామారావు అని వారు గుర్తు చేశారు. బీసీ సబ్ ప్లాన్ నిధులను పక్కదార పట్టించింది వైసిపి ప్రభుత్వమేనని వారు దుయ్యబట్టారు. బీసీల పిల్లలను సాధ్యమైనంత వరకు ఉన్నత చదువులు చదివించాలని అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. అంతేకాకుండా బీసీలు రాజకీయాల్లో రాణించాలని వారు పిలుపునిచ్చారు. ఇలాంటి సభలు అప్పుడప్పుడు నిర్వహించి బీసీ సంఘం ఐక్యతను చాటాలని తెలిపారు. రాష్ట్ర బీసీ సంఘం మహిళ అధ్యక్షురాలుగా సంకారపు జయ శ్రీ ఎంపిక కావడం సంతోషిస్తూ వారిని ఘనంగా సన్మానించారు. అనంతరం కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ కీర్తిశేషులు ఎన్టీ రామారావు 33 శాతము రిజర్వేషన్ కల్పించిన ఘనత వారిదే అని తెలిపారు. పోరాటాలు కొద్దికొద్దిగా ఆత్మస్థైర్యాన్ని ఇస్తాయని తెలిపారు. బీసీలంతా ఏకమైతే నే ఏ సమస్యనైనా తప్పక సాధించుకోగలుగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గిర్రాజరవి, పోలా ప్రభాకర్, డాక్టర్ వివేక్ కుల్లాయప్ప, గుడ్డు మరి ఆదినారాయణ యాదవ్ ముత్తుకూరు బీబీ, నాగూర్ హుస్సేన్ తో పాటు వందలాదిమంది నియోజకవర్గము నుండి రాష్ట్ర నుండి బీసీ సంఘం నాయకులు, కుల బాంధవులు పాల్గొన్నారు

# విద్యుత్, రెవెన్యూ, బీసీ సంక్షేమ శాఖలపై ఎమ్మెల్యే సునీత వినతులు



అనంతపురం, ఏప్రిల్ 18 (అనంత ప్రభ)

రాప్తాడు నియోజకవర్గంలో పలు సమస్యల్ని పరిష్కరించాలని ఎమ్మెల్యే పరిటాల సునీత మంత్రులకు వినతి పత్రాలు అందజేశారు. మడకశిర నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు క్యాంప్ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం రహదారులు భవనముల శాఖ విశ్రాంతి భవనంలో జరిగిన రివ్యూ మీటింగ్ లో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో పాల్గొన్న విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మలను ఎమ్మెల్యే సునీత కలిశారు. నియోజకవర్గంలో కొత్త విద్యుత్ సబ్ స్టేషన్లు, విద్యుత్ లైన్ల మార్పు, నియోజకవర్గంలో సోలార్ హబ్ ఏర్పాటు, విధ్యుత్ సిబ్బంది నియామకం వంటి అంశాలను విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కు విజ్ఞప్తి చేశారు. మండలాల్లోని పలు గ్రామాల్లో 10 హెచ్.వి లైన్ నుంచి 25హెచ్.వి కి మార్చడంతో పాటు చెన్నేకొత్తపల్లి మండల పరిధిలో బీడుగా ఉన్న సుమారు 4 వేల ఎకరాల్లో.. సోలార్ హబ్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. కనగానపల్లి మండలంలో సోలార్, పవన విద్యుత్ పరిశ్రమలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. నియోజకవర్గ వ్యాప్తంగా సిబ్బంది ఖాళీలు, సచివాలయం జెఎల్ఎం గ్రేడ్-2 ఖాళీలను భర్తీ చేయడానికి 40 ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులు అవసరమని విజ్ఞప్తి చేశారు. మరోవైపు రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ ను కలిసి నియోజకవర్గంలో ఇంటి పట్టాలు, అందుకు అవసరమైన స్థల సేకరణ గురించి విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వంలో రాచానపల్లి సర్వే నెం.34-1 నందు, ఒక ఎకరం భూమి విలువ 22 లక్షల ప్రకారం నిర్ణయించి.. 8మంది రైతుల నుండి 20ఎకరాలు భూ సేకరణ చేసి ఆ 8మంది రైతులకు డబ్బులు చెల్లించలేదన్నారు. ప్రస్తుతం ఆ రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరల ప్రకారం పరిహారం చెల్లించాలని కోరారు. బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితను కలిసి బీసీ హాస్టల్స్, ఎంజేపీ, మోడల్ పాఠశాలల్లో విద్యార్థులకు తగినన్ని బాత్ రూమ్ లు, టాయిలెట్స్, వంట గదులు లేకపోవడం వంటి వాటిపై వినతి పత్రం అందజేశారు. రామగిరి మండల కేంద్రంలో కొత్త బీసీ హాస్టల్ భవనం నిర్మించడంతో పాటు నసనకోట ఎంజేపీ బాలికల గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్ కోర్సులు మంజూరు చేశారని.. ఈ ఏడాది నుంచి తరగతులు ప్రారంభించుటకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే సునీత చేసిన విజ్ఞప్తుల మీద ముగ్గురు మంత్రులు సానుకూలంగా స్పందించారు. త్వరలోనే అన్ని సమస్యల్ని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు....

# కీళ్లనొప్పి, కాళ్లు,థైరాయిడ్ గ్యాస్టిక్ లాంటి సమస్యలకు శాశ్వత పరిష్కారం

- కలుషితమైన ఆహార అలవాట్ల వల్లనే అనారోగ్య సమస్యలు
- ఆయుర్వేద వైద్యంతో శాశ్వత పరిష్కారం
- ఎలాంటి సైడ్ ఎఫెక్ట్ లేకుండా
- ఆయుర్వేద వైద్యం అందిస్తున్న వైద్యురాలు కరణం జ్యోతిర్మయి




కూడేరు, ఏప్రిల్ 18 (అనంత ప్రభ)

కూడేరు మండలం స్థానిక మండల పరిధిలోని జయపురం గ్రామానికి చెందిన ప్రస్తుత అనంతపురం నగరంలో నివాసం ఉంటున్న ఆయుర్వేద వైద్యురాలు కరణం జ్యోతిర్మయి కీళ్లు, కాళ్ల నొప్పులు, ఆయాసం, వెన్న నొప్పి, థైరాయిడ్ , లాంటి సమస్యలకు ఆయుర్వేదం ముందులతో ఎలాంటి ( సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా) శాశ్విత పరిష్కారానికి కృషి చేస్తు అందరికీ అందుబాటులో ఉంటు కీళ్లు, కాళ్లు నొప్పులు, మొలలు, ఆయాసం ,బ్యాక్ పెయిన్, తలనొప్పి , వాపులు, అలర్జీ, షుగర్, బీపీ, గ్యాస్, మైగ్రేన్ ,పేట్టే ,లివర్, పి సి ఓ డి (ముట్టు) సరిగా రాకపోవడం పీరియడ్ పెయిన్ (ముట్టు కడుపునొప్పి) అజీర్ణం లాంటి సమస్యలతో బాధపడుతున్న వారికి ఆరోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకొని శాశ్విత పరిష్కారం కోసం కృషి చేస్తు ఆయుర్వేద మందులను అందిస్తున్నట్లు జ్యోతిర్మయి ఒక ప్రకటనలో విలేకరులకు తెలియజేశారు. ఇప్పుడు ఉన్నటువంటి సమాజంలో నిత్యం మనం తీసుకున్నటువంటి కలుషిత ఆహార ఉత్పత్తుల వల్ల తెలియకుండా రోజు రోజుకు ఎన్నో అనారోగ్య సమస్యలు పుట్టుకొస్తున్న విషయం అందరికీ తెలిసిందే అలాంటి తరుణంలో శాశ్వత ఆరోగ్య సమస్యలు పరిష్కారానికి ఆయుర్వేద మందులను అందిస్తున్నట్లు ఆమె తెలియజేశారు. ఆయుర్వేద వైద్యం కోసం మరిన్ని వివరాల కోసం 8106352173 ఈ నెంబర సంప్రదించాలని ఆమె అన్నారు

# ఎన్డీఏ కార్యాలయంలో గిన్నీస్ రికార్డ్ విజేతలకు ఘన సన్మానం



ధర్మవరం, ఏప్రిల్ 18 (అనంత ప్రభ)

ధర్మవరం ఎన్డీఏ కార్యాలయం లో ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు సత్య కుమార్ గారు శుక్రవారం ధర్మవరం శ్రీ లలిత నాట్య కళా నికేతన్ నాట్య గుర-ువులు బాబు బాలాజీ, కమల బాలాజీ రామ లాలిత్య శిష్య బృందం హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియం లో 2023 లో జరిగిన కూచిపూడి మహా బృంద నాట్యం లో పాల్గొని గిన్నీస్ వరల్డ్ రికార్డ్ సాధించిన 12 మందికి మంత్రి వారి చేతుల మీదుగా అందరికి గిన్నీస్ సర్టిఫికెట్స్, మెడల్స్,అందచేసి శాలువాలు కప్పి అందరినీ సన్మానించారు.గురువు బాబు బాలాజీ నీ వారి కృషిని కొనియాడారు.12 మంది వారి సమక్షం లో కూచిపూడి ఝనుత శబ్దం అనే నాట్యాన్ని ప్రదర్శించారు.నాట్యం చేసిన కళాకారులను ఎంతగానో ప్రశంసించారు.మీ వల్ల ధర్మవరం నియోజక వర్గం కి మంచి పేరు,గుర్తింపు వచ్చిందని ప్రశంసించి,భవిష్యత్తు లో ఇంకా మంచి అవకాశాలు కల్పిస్తానని ఆశీర్వదించారు.ఇంతటి మహా అవకాశం ఇచ్చి తమ శిష్యులను సన్మానించి నందుకు గురువు బాబు బాలాజీ, రామ లాలిత్య తమ ఆనందాన్ని ,మంత్రిగారికి ధన్యవాదములు తెలియ చేశారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, మార్కెట్ యార్డ్ చైర్మన్ అంబటి అరుణశ్రీ, పట్టణ అధ్యక్షులు జింక చంద్రశేఖర్, రూరల్ అధ్యక్షులు చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబ్లేస్, అంబటి సతీష్, గిర్రాజ్ నగేష్, మైనార్టీ నాయకులు కృష్ణాపురం జమీర్, వీర నారప్ప, చిగిచెర్ల ఓబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వీడు భూమికి సాగు భూమికి విఆర్ఓకు తేడా తెలియదా?

- బూదగవిలో భూ అక్రమం
- సాగులో లేని భూమి సాగులో ఉన్నట్లు వీఆరో.ఓ చిత్రీకరణ.
- బెదిరించి గ్రామ సభలో రైతుతో సంతకం.




ఉరవకొండ, ఏప్రిల్ 18 (అనంత ప్రభ)

బూదగవి లో భూ అక్రమం చోటు చేసుకుంది. వీఆర్వో సాగు లో లేని భూమిని సాగులో ఉన్నట్లు చిత్రీకరించారు. గురువారం జరిగిన గ్రామసభలో ఆ రైతుని పిలిపించి బెదిరించి సంతకం చేయించుకున్నట్లు తెలిసింది. వివరాలు ఇలా ఉన్నాయి

సెక్షన్ పల్లి గ్రామానికి చెందిన గుడుదప్ప కు బూధగవి గ్రామానికి చెందిన బన్నెల బండప్ప హనుమంతప్ప పెద్ద అంజనప్ప వీరు ముగ్గురు షేక్షానపల్లి గ్రామానికి చెందిన గుడదప్ప కు 56 సి సర్వే నెంబర్ భూమిని 1971 సంవత్సరంలో రిజిస్టర్ చేయించారు. బూదగవి గ్రామానికి చెందిన వారు

ఆ భూమి రిజిస్టర్ డాక్యుమెంట్ నెంబర్. 1015/1971
సెక్షన్ పల్లి గ్రామానికి చెందిన గుడదప్ప మరణించారు.

గుడుదప్ప కుమారులు బూదగవి విఆర్ఓ గారికి 56సి సర్వేనెంబర్ రిజిస్టర్ డాక్యుమెంట్ భూ దస్తావేజులు చూపించారు. ఆ భూమిని అదే గ్రామానికి చెందిన హెచ్ వంద్రప్ప ఎంక్వయిరీ లేకోకుండా అక్రమంగా 56 సి సర్వే నంబర్ భూమిని ఆక్రమించుకొని ఉన్నాడు. రెవెన్యూ రికార్డులు పరిశీలించగా కొనుగోలుగాతప్పుడు గా నమోదు చేసి అక్రమానికి పాలపడ్డారు. అక్రమార్కులు భూ ఆధారాలు చూపించాలని విఆర్ఓ గారికీ రైట్ ఇన్ఫర్మేషన్ కోరారు. అయితే సమాచారం ఇవ్వలేదు. దీనితో బాధితులు ల్లా కలెక్టర్ దృష్టికి తెచ్చారు. బూదగవి గ్రామానికి చెందిన 506 సర్వేనెంబర్ భూమిని ఎంక్వయిరీ చేయాలని తాసిల్దార్ని ఆదేశించారు.

గురువారం ఉదయం 10 గంటలకు బూదగవి గ్రామంలో మసీదు కట్ట వద్ద పెద్ద మనుషులు సమక్షంలో విచారణ చేశారు

మొదట్నుంచి వీఆర్వో భాగ్యలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తు తున్నాయి. విచారణ సమగ్రంగా జరప లేదని సెక్షన్ పల్లి గ్రామానికి చెందిన బుడదప్ప కుమారులు ఆరోపించారు. వారిపై దౌర్జన్యంగా వ్యవహరించారు. పైగా బెదిరించి బీడుగా ఉన్న భూమిని సాగు చేస్తున్నాడని సంతకం చేయించి రెవెన్యూ అధికారి అక్రమానికి పాల్పడినట్లు బాధితులు గగ్గోలు పెట్టారు.

ఉన్నతాధికారుల చే సమగ్ర దర్యాప్తు జరిపించాలని కోరుతున్నారు

# బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు డీకే హుస్సేన్ పీరా ను పరామర్శించిన సమాచార హక్కు చట్టం పరిరక్షణ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోటేగంటి నబి రసూల్





తాడిపత్రి, ఏప్రిల్ 18 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా తాడిపత్రి నియోజవర్గం తాడపత్రి పట్టణం నూర్ భాషా(దూదేకుల) సేవా సంఘం. మరియు బీసీ సంక్షేమ సంఘం.

ఉపాధ్యక్షులు : డీకే హుస్సేన్ పీరా , కంటి ఆపరేషన్ చేయించుకున్న సందర్భంగా , డీకే హుస్సేన్ పీరా స్వగృహము నకు వచ్చిన నూర్ భాషా/(దూదేకుల) సేవా సంఘం. గౌరవ అధ్యక్షులు: బాబా మహమ్మద్ అలీ. గౌరవ అధ్యక్షులు: సంఘం ఫక్రుద్దీన్. గౌరవ అధ్యక్షులు: కోటే గంటి నబి రసూల్. సెక్రెటరీ: కడియాల పెద్ద హాజీ. ట్రెజరరీ: కాకర్ల హుస్సేన్. గౌరవ సలహాదారులు: సింగనమల. దస్తగిరి (మెకానిక్). మెడికల్ షాప్ రఫీ. (తాళ్ల పొద్దుటూరు) హుస్సేన్ పీరా. పకీరప్ప .టి దాదా ఖలందర్ దస్తగిరి (వంట మాస్టర్). బొందలదిన్నె. బాబా ఫక్రుద్దీన్.తదితరులు వచ్చి పరామర్శించి, సంఘీభావమును తెలియజేసినారు.

# గుడ్ ఫ్రైడే సందర్భంగా అగాపే మందిరంలో వేడుకలు



యాడికి, ఏప్రిల్ 18 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని అగాపే ప్రార్థన మందిరంలో గుడ్ ఫ్రైడేను క్రైస్తవ సోదరులు ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అగాపే ప్రార్థన మందిరం ఫౌండర్ బత్తుల ప్రసాదు ఏసుక్రీస్తు ప్రభువు గొప్పతనాన్ని వివరిస్తూ దాదాపు 2000 సంవత్సరాల కిందట ఏసుక్రీస్తు ప్రభువులవారు మానవ పాప పరిహారార్థమై సిలువ మరణం పొంది మానవులకి పాప విమోచన కలిగించారని, అదేవిధంగా ఆయన శాంతమూర్తి, త్యాగశీలి, కరుణామూర్తి అని ప్రపంచమంతటా గుడ్ ఫ్రైడేనీ అనగా శుభశుక్రవారమును ఎంతో ఘనంగా జరుపుకుంటారనీ ఏసుక్రీస్తు గొప్పతనాన్ని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రైస్తవులకు అత్యంత ముఖ్యమైన పర్వదినాల్లో గుడ్ ఫ్రైడే ఒకటని తెలుపుతూ ప్రార్థన మందిరంలో ప్రత్యేకమైన ప్రార్థనలు చేసి, ఎంతో వైభవముగా గుడ్ ఫ్రైడే జరుపుకున్నారు.


# కోటి వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న బాల రమేష్ బాబు



యాడికి, ఏప్రిల్ 18 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని లాలెప్ప కాలనీకి చెందిన కోటి పెద్ద మంగన్న కుమారులైన కోటి నాగేంద్ర కోటి రమేష్ ఆహ్వానం మేరకు మండల కేంద్రంలోని శ్రీ చౌడేశ్వరి ఫంక్షన్ హాల్ నందు నాగేంద్ర కుమార్తె వివాహ వేడుకల్లో యాడికి మండల వైసీపీ సీనియర్ నాయకుడు బాల రమేష్ బాబు పాల్గొని నూతన వధూవరులైన భవిత ఉమేష్ చంద్ర లను ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకల్లో వేళ్ళబోయిన వెంకటేష్, జూటూరు భాస్కర్ రెడ్డి, కంబగిరి స్వామి, దేరంగుల శివ శంకర్, కరుణాకర్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు

# వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి



యాడికి, ఏప్రిల్ 18 (అనంత ప్రభ)

యాడికి మండలం వీరారెడ్డిపల్లి టిడిపి నాయకుడు నాగలింగేశ్వర్ రెడ్డి కుమారుడు పేరం లోకనాథ్ రెడ్డి జయంతి వివాహ కార్యక్రమం మండల పరిధిలోని చింతలాయపల్లి కొత్త వెంకటరమణ స్వామి ఆలయం నందు ఘనంగా జరిగింది. ఈ వివాహ కార్యక్రమానికి తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో యాడికి టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, నరసింహ చౌదరి, కోడూరు నీలకంఠారెడ్డి, సుధాకర్ రెడ్డి, పెద్దయ్య, గంగాధర్ తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు

# స్పందించు సహాయం అందించు కార్యక్రమానికి ఆర్థిక సహాయం



యాడికి, ఏప్రిల్ 18 (అనంత ప్రభ)

యాడికి మండలం పెద్ద పేట గ్రామానికి చెందిన జ్యోతి మహిళా సంఘ సభ్యులు ఆర్డిటి వారి స్పందించు సహాయం అందించు కార్యక్రమానికి ఆర్థిక సహాయాన్ని అందించారని యాడికి మండల కోఆర్డినేటర్ ఆంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ జ్యోతి మహిళా సంఘ సభ్యులు 14 మంది కలిసి గ్రామంలోని వారిని కలుపుకొని 21350 రూపాయలను ఆర్డిటి చేస్తున్న అమ్మా నాన్న లేని పిల్లల చదువుల కొరకు ఈ సహాయాన్ని అందించడం జరిగిందని, ఒకరికొకరు సహాయాన్ని సహకారాన్ని అందించుకొని అభివృద్ధిలోకి వెళ్లడమే ఆర్డిటి వ్యవస్థాపకుడు కీర్తిశేషులు ఫాదర్ ఆశయమని తెలిపారు

# పలు వివాహ కార్యక్రమాల్లో పాల్గొన్న బొంబాయి రమేష్ నాయుడు




యాడికి, ఏప్రిల్ 18 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని శ్రీ చౌడేశ్వరి కళ్యాణ మండపంలో కోటి పెద్ద మంగన్న మనవరాలు భవిత ఉమేష్ చంద్ర వివాహానికి మరియు నిట్టూరు గ్రామంలోని సిద్ధపటం వారి వివాహ కార్యక్రమానికి యాడికి మండల వైసీపీ సీనియర్ నాయకుడు బొంబాయి రమేష్ నాయుడు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకల్లో ఎంపీటీసీ సభ్యులు వెంకటనాయుడు, అవుకు నాగరాజు మరియు శ్రీనివాసులు, శ్రీరంగ తదితరులు పాల్గొన్నారు

# ప్రేమించాడు..వంచించాడు.

- ●విడపనకల్ వజ్రకరూర్ కూడేరు మండలాలకు విలేకర్లు ఏరి?
- ●అన్నా వదినలు, పిల్లలపై దాడి ఘటన పై చర్యలేవి?
- ●వార్తలు రాసిన విలేకరులపై బెదిరింపా?




ఉరవకొండ, ఏప్రిల్ 18 (అనంత ప్రభ)

పచ్చ పత్రికలో పనిచేస్తున్న ఉరవకొండ ఓ విలేఖరి ఒకరిని ప్రేమించి వంచించిన ఘరానా మోసగాడు. విద్యార్థి మృతికి అతను ప్రధాన కారకుడు.కొన్ని రోజులకు క్రితం రాయం పల్లి గ్రామానికి చెందిన ఓ విద్యార్థిని ప్రేమించాడు. మరో వివాహిత మహిళలతో అక్రమ సంబంధం ఏర్పచుచేసుకొని అమ్మాయిని మోసగించారు. విషయం తెలుసుకున్న అమ్మాయి పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి చేసింది. ససేమిరా అనటంతో ఆమె ఆత్మహత్య చేసుకుంది. దీంతో ఊరు విడిచి అజ్ఞాతంలోకి వెళ్లారు. విలేకరి మీద దాడికి పాల్పటం కూడదని భావించిన ఆ కుటుంబీకులు క్షమా బిక్ష పెట్టారు.

కుక్క తోక వంకర అన్న చందంగా : కుక్క తోక వంకర అన్న చందంగా తిరిగి అదే బుద్ధి అవలంబించారు. ఉరవకొండ వనరుల కేంద్రంలో పనిచేస్తున్న ఓ వివాహిత మహిళపై కన్నేశారు. విధులు సరిగా నిర్వర్తించడం లేదని, బూటకపు వార్తలు రాసి బ్లాక్ మైలింగ్ కు పాల్పడ్డారు. బాధితురాలు భర్తకు ఫిర్యాదు చేయడంతోఆ విలేకరికి గట్టిగా బుద్ధి చెప్పారు. లేనిపక్షంలో దేహశుద్ధి చేస్తామని గట్టిగా హెచ్చరించారు. ఈ క్రమంలో బాధితురాలు సామాజిక వర్గానికి చెందిన ఓ విలేకరి సాయంతో మధ్యవర్తిత్వం చేశారు. సత్ప్రవర్తనతో నడుచుకుంటామని ప్రాధేయపడ్డారు.

ఇది ఇలా ఉండగా ఓ ఉపాధ్యాయుని భార్యతో వివాహేతర సంబంధం పెట్టుకుని అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని బహిరంగ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

సంస్థ దృష్టికి ఎవరైనా ఫిర్యాదులు చేస్తే : పనిచేసే సంస్థ దృష్టికి ఎవరైనా ఫిర్యాదులు చేస్తే విచారణ బాధ్యత స్టాఫ్ రిపోర్టర్ కు అప్పగిస్తారు. సదరు విలేఖరి స్టాఫ్ రిపోర్టర్ కు మంచి దోస్తానా ఉంది. ఒకే కంచం ఒకే మంచం వారిద్దరిది. గతంలో ఉరవకొండ విలేఖరి పర్యవేక్షణలో స్టాఫ్ రిపోర్టర్ శిక్షణ పొందారు. అందుకే ఫిర్యాదులన్నీ స్టాఫ్ రిపోర్టర్ తూచ్ మనిపిస్తున్నారు.

ఇద్దరూ ఇద్దరే: మీది తెనాలే, మాది తెనాలే. ఇద్దరిది ఒకే సామాజిక వర్గం కావడంతో ఫిర్యాదులన్నీ బుట్ట దాఖలు అవుతున్నట్లు ఆరోపణలు సర్వత్రావెల్లువెత్తుతున్నాయి.

విలేఖరివి ఒంటె పోకడలు : తన మాటే వేదం తాను రాసిందే నిజమని మనస్తత్వం ఆయనది. విలేఖరివి వింత పోకడలు. తాను రాసిందే నిజమైన వార్త అనే నైజం. అనవసరమైన వార్తలు రాశావంటూ కొద్ది రోజుల క్రితం ట్రాన్స్ జెండర్స్ దాడి చేశారు. తమ గురించి ఎందుకు రాశావని విలేఖరిని వారు నిలదీశారు. దీంతో బెదిరిస్తున్నారంటూ ట్రాన్స్ జెండర్స్ కు వ్యతిరేకంగా ఫిర్యాదు చేశారు. దీంతో మొత్తం ట్రాన్స్ జెండర్స్ కలిసి మా మీద వ్యతిరేక వార్తలు రాసేదే కాక మా పైనే ఫిర్యాదు చేస్తావా అంటూ పోలీస్ స్టేషన్లోనే రౌండ్ అప్ చేశారు. ఎస్ఐ సీఐ ఎదుటే గట్టిగా వార్నింగ్ ఇచ్చారు. దీంతో పోలీసులు మిన్న కుండిపోయారు.

విలేఖరులను నిలవరించరు : ఉరవకొండ నియోజకవర్గ పరిధిలోని వజ్రకరూరు, విడపనకల్లు కూడేరు మండలాలకు ఇప్పటిదాకా విలేకరులు లేకపోవడం కొసమెరుపు. తన మాట వినని వ్యక్తులపై లేనిపోని అభియోగాలు మోపుతూ స్టాఫ్ రిపోర్టర్ దృష్టికి తీసుకెళ్లి వుస్టింగ్ చేయిస్తున్నారు. పెద్ద పత్రిక అత్యధిక ప్రజాదరణ పొందిన పత్రికలో పనిచేయటానికి మూడు మండలాల్లో ఒక్కరు లేరా రారా అనేది సంస్థ యాజమాన్యం సింహావలోకనం చేసుకోవాలి.

అవినీతి అక్రమాలు, బ్లాక్మెయిలింగ్, దుర్మార్గమైన దాడి, ఆత్మహత్య కారకుడైన విలేకరిపై సంస్థ నీతి నిజాయితీ కలిగిన వ్యక్తులచే సమగ్ర విచారణ జరిపించాలని పాఠకులు కోరంతున్నారు.

# ప్రైవేటు బడుల్లో ఉచిత విద్యా ప్రవేశానికి ఆహ్వాన ప్రకటన -ప్రైవేట్ పాఠశాలలో ఒకటవ తరగతిలో 25% ఉచిత సీట్లు

ఉరవకొండ, ఏప్రిల్ 18 (అనంత ప్రభ)

ఈనెల 28వ తేదీ నుంచి వచ్చేనెల 15వ తేదీ వరకు గుర్తింపు పొందిన పాఠశాలల్లో ఒకటో తరగతి చదివే విద్యార్థులకు ఉచిత ప్రవేశ దరఖాస్తులకు ఆహ్వానించినట్లు సర్వ శిక్ష అభియాన్ డైరెక్టర్ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

ఆ విద్యా హక్కు చట్టం-2009, సెక్షన్ 12(1)సి అమలులో భాగంగా 2025 2026 విద్యా సంవత్సరంలో పాఠశాలల్లో, 1వ తరగతిలో ప్రవేశానికి 28.04.2025 నుండి 15.05.2025 వరకు సదరు వర్గాలకు చెందిన పిల్లల నుండి దరఖాస్తులు ఆహ్వానించబడ్డాయి.

విద్యార్థుల ఆధార్ ద్వారా, ప్రాథమిక వివరాలతో http://cse.ap.gov.in వెబ్ సైట్ నందు కేటాయింపు జరుగుతుంది..


ఎంపికైన విద్యార్థుల జాబితా సంబంధిత పాఠశాలల్లో చూడవచ్చు.

విద్యార్థుల తల్లిదండ్రులు, సంబంధిత గ్రామ/వార్డు సచివాలయం/ మండల విద్యా వనరుల కేంద్రము/ సంబంధిత పాఠశాలకు దరఖాస్తు చేసుకోవచ్చు.

ఇతర విషయాల కొరకు . టోల్ ఫ్రీ: 18004258599 సంప్రదించండి.

దరఖాస్తు సమర్పించడానికి కావలసిన డాక్యుమెంట్స్...

1. ప్రస్తుత చిరునామా ధ్రువీకరణ కొరకు: తల్లిదండ్రుల ఆధార్ కార్డ్/ ఓటరు కార్డు/ రేషన్ కార్డు / భూమి హక్కుల పత్రిక/ ఉపాధి హామీ జాబ్ కార్డ్/ పాస్‌పోర్ట్ / డ్రైవింగ్ లైసెన్స్/ విద్యుత్ బిల్లు/రెంటల్ అగ్రిమెంట్ కాపీ.



2. పిల్లల వయస్సు ధ్రువీకరణ పత్రం..
3. అర్హత వయస్సు:

ఎ) పాఠశాలలో ప్రవేశం కొరకు 31.03.2025 నాటికి 5 సంవత్సరాల వయస్సు నిండి ఉండవలెను.

బి) స్టేట్ సిలబస్ పాఠశాలల్లో ప్రవేశము కొరకు 01.06.2025 నాటికి 5 సంవత్సరాల వయస్సు నిండి ఉండవలెను.

2025-2026 విద్యా సంవత్సరానికి (1వ తరగతిలో ప్రవేశానికి 5 సంవత్సరాలు పూర్తి చేసిన పిల్లలకు) అన్ని ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో /స్టేట్ సిలబస్‌ను అనుసరించి) విద్యా హక్కు చట్టం 2009-సెక్షన్ 12 (1) సి అమలు.

2025-2026 విద్యా సంవత్సరానికి విద్యా హక్కు చట్టం-2009, సెక్షన్ 12(1) సి ప్రకారం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలోని వెనుకబడిన వర్గాలు మరియు బలహీన వర్గాలకు చెందిన పిల్లలకు వారి నివాసానికి 1 కిలోమీటర్ లేని పక్షంలో రెండు కిలోమీటర్లు తదుపరి మూడు కిలోమీటర్లు దూరంలో ఉన్న అన్ని ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో 1వ తరగతిలో 25% సీట్లను కేటాయించింది.

# పాత్రికేయునిపై కేసు నమోదులో పాల్తూరు పోలీసుల తాత్సారం ఈనాడు పాత్రికేయుడు... చట్టానికి అతీతుడా?!






ఉరవకొండ, ఏప్రిల్ 18 (అనంత ప్రభ)

చట్టానికి ఈనాడు పాత్రికేయుడు అన్న భావనలు పాఠకుల్లో సర్వత్రా వెల్లువెత్తుతున్నాయి. రామోజీరావు సాక్షిగా ఈనాడు విలేఖరి తన సొంత అన్నా వదినలపై, కొడుకు పై హత్యాయత్నానికి పాల్పడ్డారు. ఒకటి కాదు రెండుసార్లు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడ్డారని బాధితులు గగ్గోలు పెడుతున్నారు.

గతంలో పాల్తూరు విడపనకల్లు రెండు పోలీస్ స్టేషనులకు సబ్ ఇన్స్పెక్టర్ లేక పోయారు. ఉరవకొండ సర్కిల్ అధికారి ఇన్చార్జిగా వ్యవహరించారు. అదీ విలేకరి సామాజిక వర్గానికి చెందిన అధికారి కావటం కలిసి వచ్చింది. ఇది అదను చూసుకొని అన్నా వదినలపై కారం పొడి చల్లి హత్యాయత్నానికి తెర లేపోయారు. బాధితులు అప్పట్లో పోలీసులకు ఫిర్యాదు చేయడంతో మొక్కుబడిగా విచారణ జరిపి కౌన్సిలింగ్ ఇచ్చి పంపారు. మొదటి తప్పు కదా అని మన్నిస్తే తిరిగి అదే వ్యక్తి అదే తప్పు రెండవసారి చేశారు. విలేఖరి తన క్రిమినల్ మైండ్ సెట్ మార్చుకోలేదు.

ప్రస్తుతం పాల్తూరుకు రెగ్యులర్ ఎస్ఐ నియమించారు. దీనికి తోడు ఉరవకొండ సర్కిల్ అధికారి త్వరలో రిటైర్డ్ కాబోతున్నారు. ఈ క్రమంలో రెండు రోజుల క్రితం అన్నా, వదినలపై, కొడుకుపై హత్యాయత్నానికి ఒడిగట్టారు.

ఆస్తి తగాదా పూర్తిగా సివిల్ సమస్య. భాగ పరిష్కారాలు కూర్చొని చేసుకోవచ్చు. అట్లు కాని పక్షంలో గ్రామస్తులు పెద్దలు జోక్యంతో పరిష్కరించుకోవచ్చు. ఇవన్నీ ఫలించక పోతే న్యాయస్థాన పరిధిలో పరిష్కారం ఒక్కటే మార్గం.

అయితే ఈనాడు విలేఖరి పూర్తిగా భిన్న మనస్కుడు కావడంతో సివిల్ సమస్యను క్రిమినల్ క్రిమినల్ సమస్యగా మార్చారు. ఒకసారి కాదు కదా రెండుసార్లు తన కుటుంబ సభ్యులకు దాడికి పాల్పడి భయభ్రాంతులకు గురి చేశారు. మొదటిసారి ఇచ్చిన పోలీస్ కౌన్సిలింగ్ మర్చిపోయి రెండవసారి పథకం ప్రకారం గుంతకల్లు నుంచి కొందరు మనుషులను ఒక వాహనంలో రప్పించి మారణాయుధాలు కర్రలు రాళ్లతో దాడికి పాల్పడి యుద్ధ వాతావరణాన్ని సృష్టించారు.

తొలత ఒక ఛానల్ రిపోర్టర్ రెక్కీ నిర్వహించారు. తరువాత పథకాన్ని అమలుపరిచారు. నాల్గవ స్తంభం దాడిలో అన్నా వదిన వారి కుమారుడు తీవ్ర గాయాలతో బ్రతికి బట్ట కట్టారు. జిల్లా ప్రభుత్వాసుపత్రిలో బాధితులు చికిత్స పొందుతున్నారు.

ప్రజా సమస్యలను అధికారుల, తప్పిదాలను వెలుగు చాటాల్సిన సదరు పాత్రికేయుడే చట్టాన్ని ఉల్లంఘించి దాడులకు పాల్పడటం హేయమైన చర్య. తాను ఒక పెద్ద పత్రిక విలేకరి అని అహంకారం అతనిలో నెలకొంది. తనను పోలీసులు ఏం చేస్తారు అనే నియంతృత్వ పోకడ ఆయనది.

చట్టం దృష్టిలో పౌరులైనా, పోలీసులైనా, పాత్రికేయులైనా ఎవ్వరు చేసినా తప్పు తప్పే. నేరం నేరమే. ఎవరు చట్టానికి అతీతులు కారు. రాజ్యాంగం రూపొందించిన ఆర్టికల్ 12 లో చట్టం దృష్టిలో అందరూ సమానమే అని స్పష్టంగా చెబుతుంది. వాహనంలో మారణాయుధాలతో వచ్చి దాడికి పాల్పడిన నిందితులపై కఠిన చర్యలు తీసుకొని, వాహనాన్ని సీజ్ చేయాలని కోరుతున్నారు.

నిజాలు, నిర్భయ వార్తలు రాసిన విలేకరులపై పోలీసుల కళ్లెదుటే దాడులు జరుగుతున్నప్పటికీ పోలీసులు చోద్యం చూస్తున్నారు.

గతంలో పనిచేసిన ఆంధ్రప్రభ విలేకరులు టౌన్ మరియు రూరల్ విలేకరులు వడ్డే శివా, భాస్కర్లపై అప్పటి ఎస్పై శంకర్ రెడ్డి కేసులు నమోదు చేసుకుని జైలుకు పంపారు.

అలాగే మహిళా ఉద్యోగులపై లైంగిక వేధింపులకు పాల్పడిన ఘటనలో వజ్రకరూరు సాక్షి దినపత్రిక విలేకరిపై సైతం కేసులు నమోదు చేసి జైలుకు పంపి చట్టానికి పాత్రికేయులు అతిథులు కాదని నిరూపించిన ఘటనలు ఇక్కడి పోలీసులకు ఉన్నాయి.

తప్పు చేసిన ఈనాడు పాత్రికేయుడు చట్టానికి అతీతుడు కాదని, సివిల్ భూతగాదాన్ని బాధిత గుండెల్లో భయాందోళనలకు గురిచేసి చంపుతామని బెదిరించి ఖాతరు చేయనికుటుంబ సభ్యులపై రిజిస్ట్రేషన్ కు సహకరించని నేపథ్యంలో హత్యాయత్నానికి ఒడిగట్టిన పాత్రికేయుడు వృత్తికే మాయని మచ్చగా మారాడు. అతను చట్టపరమైన చర్యలకు పూర్తి బాధ్యుడు

# శ్రీ గుండు నాగప్ప స్వామి సన్నిధిలో చలివేంద్రం




కూడేరు, ఏప్రిల్ 18 (అనంత ప్రభ )

కూడేరు మండలం స్థానిక మండల పరిధిలోని కొర్రకోడు చోళసముద్రం గ్రామాల మధ్యన వెలసినటువంటి శ్రీ గుండు నాగప్ప స్వామి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సన్నిధిలో స్వామి సన్నిధిలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఎండా కాలాన్ని దృష్టిలో ఉంచుకొని స్వామివారి దర్శన నిమిత్తం వచ్చినటువంటి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా భక్తుల దాహార్తిని తీర్చేందుకు శ్రీ గుండు నాగప్ప స్వామి భక్తులంతా కలిసి స్వచ్ఛందంగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు.

# ఆలయ అభివృద్ధికి 28,116/- లు విరాళం అంద చేసిన ఈ గౌని ప్రకాష్



కూడేరు, ఏప్రిల్ 18 (అనంత ప్రభ)

కూడేరు మండలంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ జోడి లింగాల సంగమేశ్వర స్వామి ఆలయా అభివృద్ధికి కూడేరు గ్రామానికి చెందిన ఈడిగ ఎర్రి స్వామి కుమారుడు ప్రకాష్ 28,166/- ఆలయ సన్నిధిలో నూతన రథ నిర్వాహకులు కరణం నాగరాజుకు నగదును అందజేశారు. ఆలయ పూజారి మహేష్ స్వామి విరాళాధాతులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ శ్రీ సంగమేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి నా వంతుగా విరాళం అందజేసినట్లు తెలిపారు. ఇంకా శివ భక్తులు ఆలయంలో జరిగే అభివృద్ధి పనులలో సహాయ సహకారాలు అందించి. ఆ సంగమేశ్వర స్వామి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

# మంత్రివర్యులు టి.జి. భరత్ ను కలిసిన చిన్న జలాలపురం సుధాకర్



శింగనమల, ఏప్రిల్ 18 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు, రాష్ట్ర పరిశ్రమ, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెస్సింగ్ శాఖా మంత్రివర్యులు శ్రీ టిజి భరత్ ఆర్ అండ్ బి అతిథి గృహంలో శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి,పుష్పగుచ్ఛం అందజేశారు.

# ఎలమంచిలి పెళ్లి ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ సభ్యులు



శింగనమల, ఏప్రిల్ 18 (అనంత ప్రభ)

మాజీ ఎమ్మెల్సీ జాతీయ పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు ఎలమంచిలి బాబు రాజేంద్రప్రసాద్ కుమార్తె డాక్టర్ స్నేహ. రాజేష్ వివాహం ఉయ్యూరు లో జరిగే వివాహ కార్యక్రమాన్ని రాజేంద్రప్రసాద్ కలిసి కంకిపాడు అయాన్ ఫంక్షన్ హాల్ నందు పెళ్లి ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ సభ్యులు బీర్రు ప్రతాప్ రెడ్డి, రంగయ్య, దేగల కృష్ణమూర్తి, ఇస్మాయిల్ అజాద్, మీనాక్షి నాయుడు, వీరేష్, ప్రతాప్ నాయుడు, శివాజీ, ధనుంజయ, ఎంపీటీసీ నరసింహం. తదితరులు పర్యవేక్షించడం జరిగింది

# సిఎస్ఐ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు



యాడికి, ఏప్రిల్ 18 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని సీఎస్ఐ చర్చి నందు సిఎస్ఐ పాస్టర్ రేవా ఎ జయరాజు బాబు మరియు సంఘ పెద్దల ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వ మానవాళి రక్షణ కోసం ప్రభువైన యేసు క్రీస్తు తన ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన మహనీయుడని, ప్రభువైన యేసు ప్రజల కోసం ప్రాణాలర్పించిన ఈ దినాన్ని శుక్రవారం ఆరాధన దినముగా నిర్వహించుకుంటున్నామని, క్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలు ధ్యానించారు

AP 4PG 19 04 2025 saturday qxp_Layout 1 18-04-2025 09:31 PM Page 3










## వట్టివేరుతో.. అందాన్ని మెరిపించేయండి..!



వట్టి వేరు... సకల సుగుణాలకూ పెట్టింది పేరు. పురాతన కాలం నుంచి సంప్రదయా ఔషధాలలో వట్టివేరును వాడతారు. వెట్టివేరులో ఐరన్, మాంగనీస్, విటమిన్ బి6 వంటి ఇతర ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. వేసవి తాపాన్ని తట్టుకోవడానికి, చాలా మంది వట్టివేరు షర్బత్ తాగుతూ ఉంటారు. దీనిలోని ఔషధ గుణాలు శరీరంలో విష వ్యర్థాలను, సూక్ష్మక్రిములను తొలగిస్తుంది. వేట్టివేరు రక్తప్రసరణను పెంచి, బీపీని తగ్గిస్తుంది. వట్టివేరు కేవలం ఆరోగ్య ప్రయోజనాలనే కాదు.. సౌందర్య ప్రయోజనాలను అందిస్తుంది. వట్టివేరులో శీతలీకరణ లక్షణాలు ఉంటాయి. దీనిలోని యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు మొటిమలు, అలెర్జీల నుంచి ఉపశమని ఇస్తాయి. వట్టివేరు వల్ల చర్మానికి ఎలాంటి ప్రయోజనాలు ఉంటాయో.. ఈ స్టోరీలో చూద్దాం.

వట్టివేరులో క్యూసిమోల్, వెటివెరోల్స్, ఐసోప్రొపెనిల్, ఫ్లేవనాయిడ్లు, ఫినాల్స్, ఫైటోకెమికల్స్ ఉంటాయి. దీనిలో శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీమైక్రోబయల్ గుణాలు ఉంటాయి. దీనిలో చర్మాన్ని పునరుజ్జీవింపజేసే లక్షణాలు కూడా ఉంటాయి.

చర్మాన్ని మెరిపిస్తుంది..

ఆయుర్వేదంలో చర్మాన్ని ప్రకాశవంతం చేసే మూలికగా.. వట్టివేరును వర్గీకరించారు. వట్టివే-రులోని ఫైటోకెమికల్స్‌కు మెలనోజెనిసిస్‌ను అణిచివేసే సామర్థ్యం ఉంది. మీ స్కిన్ కేర్ రొటీన్‌లో వట్టివేరు, వట్టివేరు నూనె ఉపయోగిస్తే.. డార్క్ స్పాట్స్, మొటిమల మచ్చలు, టాన్ తొలగుతుంది. స్కిన్ టోన్ గణనీయంగా పెరుగుతుంది.

జిడ్డు చర్మం ఉంటే..

హార్మోన్ల అసమతుల్యత సేబాషియస్ గ్రంధుల హైపర్యాక్టివిటీకి, సెబమ్ అధికంగా ఉత్పత్తి కావడానికి కారణం అవుతుంది. దీని వల్ల చర్మం జిడ్డుగా మారి, మొటిమల సమస్యకు దారితీస్తుంది. మీరు జిడ్డు చర్మంతో ఇబ్బంది పడుతుంటే.. వట్టివేరు అద్భుతంగా సహాయపడుతుంది. మీ స్కిన్ కేర్‌లో వట్టివేరు పొడిని యాడ్ చేసుకుంటే.. చర్మ స్రావాలు నియంత్రణలో ఉంటాయి. ఇది చర్మ రంధ్రాలను బిగుతుగా మారుస్తుంది, మొటిమలు రాకుండా రక్షిస్తుంది.

చర్మ ఇన్ఫెక్షన్లకు చెక్..

స్కిన్ ఇన్ఫెక్షన్లకు చికిత్స చేయడానికి వట్టివేరు అద్భుతంగా పనిచేస్తుంది. ఇది బ్యాక్టీరియా, ఫంగల్ ఇన్ఫెక్షన్లను నయం చేస్తుంది. దీనిలోని యాంటీబ్యాక్టీరియల్, యాంటీమైక్రోబయల్ గుణాలు స్టెఫిలోకాకస్ బ్యాక్టీరియాతో పోరాడతాయి. గాయాలు తగిలినప్పుడు.. త్వరగా నయం చేస్తుంది. ప్యూరెంట్ పుండ్లు చికిత్సలో దీన్ని ఉపయోగిస్తారు.

మొటిమలకు చెక్..

వట్టివేరు మొటిమలను తగ్గించడానికి సహాయపడుతుంది. ఇందులోని యాంటీ ఇన్‌ప్లమేటరీ గుణాలు రంధ్రాలలో బ్యాక్టీరియా వృద్ధిని నిరోధిస్తాయి. సెబమ్ స్రావాన్ని నియంత్రించి, మొటిమలను నివారిస్తాయి. మీ బ్యూటీ ప్యాక్స్‌లో వట్టివేరు పొడి యాడ్ చేసుకుంటే మంచి రిజల్ట్ ఉంటాయి.

## పచ్చి మామిడి తింటే గుండెకి మంచిదా..

మామిడిపండ్ల సీజన్ వచ్చేసింది. అందరూ వీటిని హ్యాపీగా తింటూ ఎంజాయ్ చేస్తున్నారు. అయితే, కాయల్ని తినడం కూడా చాలా బెనిఫిట్స్ ఉంటాయ్. పచ్చిమామిడి కాయల్లో పోషకాలు, విటమిన్లు, ఖనిజాలు, డైటరీ ఫైబర్, కెరోటినాయిడ్స్ ఉంటాయి. ఇవన్నీ కూడా ఆరోగ్యానికి మంచివి.



జీర్ణక్రియ..

పచ్చి మామిడి, వివిధ జీర్ణ ఎంజైమ్స్ స్రవించడానికి ప్రేగులను ప్రేరేపిస్తుంది. దీనిని తినడం వల్ల అసిడిటీ, అజీర్ణం, మలబద్ధకం, మార్నింగ్ సిక్‌నెస్ వంటి జీర్ణ సమస్యల్ని దూరం చేస్తుంది. వీటిని తినడం వల్ల వడదెబ్బ నుంచి కాపాడుకోవచ్చు. దీనిని తీసుకోవడం వల్ల హైడ్రేషన్ కూడా అందుతుంది.



ఏయే విటమిన్స్..

పచ్చి మామిడిలో విటమిన్ ఎ, సి, ఇలు పుష్కలంగా ఉంటాయి. ఇవన్నీ కూడా ఇమ్యూనిటీని పెంచుతుంది. చిగుళ్ళ సమస్యల్ని దూరం చేస్తాయి. అంతేనా, వీటిని తీసుకోవడం వల్ల తెల్ల రక్తకణాలు పెరిగి వ్యాధులతో పోరాడే బలాన్నిస్తుంది.

గుండెకి చాలా మంచిది..

పచ్చి మామిడి పండ్లలో మాంగిఫెరిన్ కంటెంట్, ట్రైగ్లిజరైడ్స్, కొలెస్ట్రాల్ సా-యిలు, ఫ్యాటీ యాసిడ్ స్థాయిలను బ్యాలెన్స్ చేస్తుంది. దీంతో గుండె జబ్బుల ముప్పు తగ్గుతుంది. మామిడి పండ్లలో మెగ్నీషియం, పొటాషియం కూడా ఉ న్నాయి. అందుకే వీటిని తినడం వల్ల గుండె ఆరోగ్యం బాగుంటుంది.

చర్మం, జుట్టుకి మంచిది..

నిజానికి మామిడిలో కొల్లాజెన్ శాతం ఉంటుంది. ఇది చర్మ ఆరోగ్యానికి చాలా మంచిది. అంతే కాదు. దీనిని తీసుకోవడం వల్ల జుట్టు సమస్యలు దూరమై ఆరోగ్యంగా పెరుగుతుంది.

ఇమ్యూనిటీ..

పచ్చి మామిడిలో ఇమ్యూనిటీ పెంచే గుణాలు ఉంటాయి. ఇవి మనల్ని జబ్బుల నుంచి కాపాడతాయి. కొన్ని అధ్యయనాల ప్రకారం.. ఓ కప్పు పచ్చి మామిడి రసంలో విటమిన్ ఎ , విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇవన్నీ కూడా ఆరోగ్యానికి చాలా మంచివి.

## వేసవిలో ఈ జ్యూస్ తాగితే ఒంట్లో వేడి పోయి.. రీఫ్రెష్ అవుతుంది..!



ఆధ్యాత్మికంగానూ, ఔషధగుణాలపరంగానూ మారేడు వృక్షానికి ఎంతో ప్రత్యేకత ఉంది. మారేడు పండ్లు, కాయలు, బెరడు, ఆకులు, పువ్వులు ఇలా అన్నీ ఔషధాల్లో ఉపయోగపడేవే. వేసవి కాలంలో మనం మారేడు కాయల గురించి ప్రత్యేకకంగా చెప్పుకోవాలి. మారేడు కాయను ఇండియన్ క్విన్స్, గోల్డెన్ యాపిల్, స్టోన్ యాపిల్, వుడ్ యాపిల్ అని కూడా పిలుస్తారు. ఈ పండ్లను జామ్స్, జెల్లీలు, శీతలపానీయాలు, జ్యూస్, షర్బత్ తయారు చేసుకుంటూ ఉంటారు. వేసవికాలంలో మారేడు పండ్లు తినడం, జ్యూస్ తాగడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి.. ఆయుర్వేద నిపుణుడు డాక్టర్ అబ్రార్ ముల్తానీ మనకు వివరించారు.

ఈ పోషకాలు ఉంటాయి..

మారేడు పండు పోషకాల స్టోర్ హౌస్ అని చెప్పొచ్చు. దీనిలో ప్రొటీన్లు, ఫైబర్, కాల్షియం, పొటాషియం, ఐరన్ విటమిన్ ఏ, సి, బి1, బి2 వంటి పోషకాలు ఉంటాయి.
బెస్ట్ సమ్మర్ డ్రింక్..

మారేడు జ్యూస్ సమ్మర్ బెస్ట్ డ్రింక్ అని డాక్టర్ అబ్రార్ అన్నారు. ఇది శరీరానికి చల్లదనంతోపాటు ఫ్రెష్‌నెస్ ఇస్తుంది. వేసవిలో ఈ పండు రసం తాగితే చాలా మంచిది. ఈ జ్యూస్ తాగితే.. ఒంట్లో వేడి పోవడంతో పాటు తక్షణశక్తి వస్తుంది. ఇది ఎండ వాతావరణానికి టానిక్‌గా పని చేస్తుంది.

జీర్ణక్రియకు మేలు చేస్తుంది..

మా రేడు పండ్ల రసం ఎముకల ఆరోగ్యానికి మేలు చేస్తుంది. మారేడు పండులోని కాల్షియం ఎముకలు, దంతాలు బలంగా ఉండేలా తోడ్పడుతుంది. మారేడు పండ్ల రసం తక్షణ శక్తిని ఇస్తుంది. రక్తహీనత దూరం అవుతుంది..
రక్తహీనత దూరం అవుతుంది..

మారేడు పండ్ల రసంలో విటమిన్ %దీ%2 ఉంటుంది. ఇది ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి సహాయపడుతుంది. రోజూ మారేడు పండ్ల జ్యూస్ తాగితే రక్తలేమి దూరం అవుతుంది.
జ్యూస్ ఇలా తయారు చేసుకోండి..
జ్యూస్ ఇలా తయారు చేసుకోండి..

పండిన మారేడు – ఒకటి, బెల్లం – రుచికి సరిపడా, దాల్చిన చెక్కపొడి – పావు టీస్పూను, జాజికాయ పొడి – పావు టీస్పూను, చల్లటి నీళ్లు –జ్యూస్‌కు సరిపడా.
ముందుగా మారేడు పండును పగులకొట్టి లోపలి గుజ్జును వేరుచేయాలి. ఈ గుజ్జును మిక్సీ జార్‌లో వేసి సరిపడా నీళ్లు పోసి బ్లెండ్ చేయండి. దీన్ని వడపోసి సరిపడా బెల్లం వేసుకోవాలి. చివరిగా దీనిలో దాల్చిన చెక్క, జాజికాయ పొడివేసుకుని జ్యూస్ ఎంజాయ్ చేయండి.

## ఈ 5 ఆసనాలతో మీ లివర్ సేఫ్..



లివర్ ఫెయిల్ అయితే, మన బాడీలో చాలా పనులు జరగవు. ఫ్యాటీ లివర్స్, లివర్ ఫైబ్రోసిస్, హెపటైటిస్, లివర్ ఫెయిల్యూర్, లివర్ క్యాన్సర్ వంటి సమస్యల నుండి కూడా రక్షించడం కూడా చాలా ముఖ్యం. దీనికి మంచి ఫుడ్ తీసుకోవడం, హైడ్రేటెడ్‌గా ఉండం, మంచి నిద్రతో పాటు యోగాసనాలు కూడా హెల్ప్ చేస్తాయి. అవేంటంటే..

బాలాసన..

బాలాసనం.. ఇది చేయడం వల్ల వల్ల లివర్‌కి హెల్ప్ అవుతుంది. ఎలా చేయాలంటే...

ముందుగా మీ వెన్నెముకని స్ట్రెయిట్‌గా పెట్టి మోకాళ్ళపై కూర్చోవాలి. రెండు తొడలు ఛాతీకి తగిలేలా నెమ్మదిగా శర్షీరన్ని ముందుకు వంచాలి. తల మోకాళ్ళని దాటి నేల తాకే వరకూ ముందుకు వంగండి.
తర్వాత రెండు చేతులను కాళ్ళకు ఇరువైపులా నిటారుగా చేసి నేల వైపు చూడండి.
20 నుంచి 25 సెకన్ల పాటు ఈ పొజిషన్‌లో ఉండండి. తర్వాత సాధారణ స్థితికి రావాలి. కొన్ని సెకన్ల తర్వాత మళ్ళీ ఇలానే చేయండి. ఇలా రోజుకి 5 సార్లు చేయండి.

అనులోమ, విలోమ ప్రాణాయామం..

ప్రాణాయమం కూడా చాలా హెల్ప్ చేస్తుంది. ఇందులో ముఖ్యంగా అనులోమ్, విలోమ ప్రాణాయామం చేయాలి. ఇందులో ముక్కుని ఓ వైపు మూసి శ్వాసన పీల్చి, కాసేపు పట్టుకుని మరో వైపు కూడా ఇలా చేయండి. ఎలా చేయాలంటే..

ముందుగా పద్మాసనంలో కూర్చోండి.
రెండు చేతులను మోకాళ్ళపై ఉంచండి. కుడి బొటన వేలితో కుడి ముక్కు రంధ్రాన్ని గట్టిగా పట్టుకుని ఎడమ ముక్కు రంధ్రం ద్వారా గాలి పీల్చాలి.
5 నుంచి 10 సెకన్ల పాటు ఇలా శ్వాసను పీల్చండి. తర్వాత బొటనవేలుని కుడి నాసికా రంధ్రానికి పైన వదలండి. దాని ద్వారే శ్వాస వదలండి. తర్వాత ఎడమ ముక్కు రంధ్రాన్ని మధ్య వేలితో గట్టిగా మూయాలి.
10 నుంచి 15 సెకన్ల పాటు ఇలానే చేయండి.

ధనురాసనం..

ధనురాసనం.. వంగిన విల్లు లాంటి ఈ పోశ్చర్ లివర్‌కి చాలా మంచిది. మీ కడుపు నేలను తాకేలా నేలపై పడుకోండి. కాళ్ళని కొద్దిగా దూరంగా పెట్టి చేతులు శరీరం వైపులా ఉంచండి.

మీ చేతలతో పాదాలను పట్టుకుని సున్నితంగా పట్టుకోండి. ఇప్పుడు గాఢంగా పీల్చి ఛాతీ, కాళ్ళని పైకి ఎత్తండి.
మీరు ఎంతసేపు వీలైతే అంతవరకు ఇలానే ఉండండి.
తర్వాత మెల్లిగా సాధారణ స్థితికి రండి. ఈ ఆసనంతో ఊపిరితిత్తులు, కాలేయానికి చాలా మంచిది. కాలేయ పనితీరు కూడా పెరుగుతుంది.

అథోముఖ స్వనాశన..

ముందుగా నిలబడాలి.
ఆ తర్వాత మెల్లిగా చేతలని వంచుతూ మీ శరీరాన్ని త్రిభుజాకారంలో ఉండేలా చూసుకోండి.
ఇప్పుడు నెమ్మదిగా తలని పైకి ఎత్తండి. మోకాళ్ళని కొద్దిగా వంచి కాళ్ళని బయటికి చాచాలి.
శ్వాస తీసుకుంటూ వదలండి.

నవాసన..

ముందుగా చాప మీద నేరుగా పడుకోండి. రెండు చేతులని పక్కకి ఆనించి పెట్టండి. దీర్ఘంగా శ్వాసని పీలుస్తూ వదలండి. ఒకేసారి కాళ్ళు, శరీర భాగాన్ని నడుముపైకి ఎత్తండి.
పెల్విస్ మాత్రమే నేలపై ఉండేలా చూసుకోండి.
తర్వాత నెమ్మదిగా రెండు చేతులని పైకెత్తి మోకాళ్ళ మధ్య నిటారుగా ఉండాలి.
దీనిని చేయడం వల్ల శరీరంలోని కండరాలన్నీ ఫ్లెక్సీబుల్‌గా మారి. కడుపు ప్రాంతంలో ఫోకస్ చేయడం వల్ల లివర్‌కిచాలా మంచిది. ఈ పొజిషన్‌లో 5 నిమిషాలు ఉండాలి.

# హీరోయిన్ హన్సికపై దారుణంగా కేసు నమోదు.. కష్టాల్లో దేశముదురు బ్యూటీ



తెలుగు సినిమా దగ్గర హీరోయిన్ గా అత్యంత పిన్న వయస్సులోనే కెరీర్ స్టార్ట్ చేసిన హీరోయిన్స్ లో ఇటీవల యంగ్ హీరోయిన్స్ శ్రీలీల అలాగే కృతి శెట్టి లాంటి బ్యూటీలు కనిపిస్తారు. కాగా ఈ ఇద్దరు హీరోయిన్స్ కూడా కేవలం తమ 17వ ఏటకే సినీ రంగ ప్రవేశం చేసి తెలుగు ఆడియెన్స్ మెయిన్ గా యువత హృదయాలు కొల్లగొట్టారు. ఇలాంటి అంశాలు మన హీరోయిన్స్ లో ఒకింత ఇంట్రెస్టింగ్ గా అనిపిస్తాయి కానీ వీళ్ళ కంటే చిన్న వయస్సులోనే తన వయసుకి మించిన రోల్ చేసిన హీరోయిన్ ఎవరైనా ఉన్నారు అంటే అది హన్సిక మోత్వానీ అని చెప్పాలి. మన తెలుగు సినిమాకి అయితే దేశ ముదురు సినిమాతో అప్పట్లో సంచలనం రేపిన హన్సిక తన తెలుగు సినిమా చేసిన నాటికి తన వయస్సు కేవలం అంటే కేవలం పదిహేనేళ్ళు మాత్రమే.

ఇలా పదిహేనేళ్లకే కెరీర్ స్టార్ట్ చేసిన హన్సిక అక్కడ నుంచి హిందీ కంటే ఎక్కువ తెలుగు సహా తమిళ సినిమాలు చేస్తూ సౌత్ లోనే బిజీగా మారింది. ఇలా కొన్నేళ్లపాటు తన హవా చూపించింది కానీ నెమ్మదిగా ఫేడ్ అవుట్ అవ్వడం కూడా మొదలైంది. కాగా ఇలా గత 2022 ఏడాదిలో హన్సిక అన్నేళ్ల సినిమా లైఫ్ నుంచి పెళ్లి చేసుకొని షాకిచ్చింది. చాలా సింపుల్ గా పెళ్లి చేసేసుకుంది కానీ తాజాగా ఈ హీరోయిన్ పై గృహ హింస కేసుకు సంబంధించి వార్తలు వైరల్ గా మారాయి. అయితే ఈ గృహ హింస కేసులు అనేవి దాదాపు భర్తలపై భార్యలు పెడుతుంటారు అని ఎక్కువగా వింటుంటారు. కానీ ఇక్కడ హన్సిక మీద ఆమె భర్త పెట్టాడా అంటే? సమాధానం కాదు అని తెలుస్తుంది. మరి హన్సిక మీద గృహ హింస కేసు పెట్టడం ఏంటి అనేది ఆరా తీస్తే అసలు విషయం బయటకి వచ్చింది.

కాగా హన్సికకి ఓ సోదరుడు ఉన్నాడు. ప్రశాంత్ మోత్వానీకి హన్సిక కంటే ముందే 2020 లో వివాహం జరిగింది. కాగా తనకి తన భార్యకి సరైన సఖ్యత లేని నేపథ్యంలో తన భార్య అతనిపై సహా హన్సిక ఇంకా వారి అమ్మపై కూడా గృహ హింస కేసును పెట్టిందట. కాగా గత కొన్నాళ్ల నుంచి సాగుతున్న ఈ కేసు నుంచి తనని తన తల్లిని తప్పించాలని తనకి సంబంధం లేదు అన్నట్టుగా ముంబై కోర్ట్ ని ఆమె ఆశ్రయించిందట. దీనిపై ప్రస్తుతం వాదోపవాదనలు ఇరు పక్షాల వైపు జరుగుతున్నాయట. అలాగే ప్రస్తుతం ముందస్తు బెయిల్ లో హన్సిక ఉన్నట్టుగా కూడా తెలుస్తుంది. మరి ఈ కేసు విషయంలో హన్సికకి ఎలాంటి తీర్పు దక్కుతుందో చూడాలి. మరి కాగా హన్సిక ఇపుడు తెలుగులోనే పలు సోలో సినిమాలు చేస్తుండగా వాటితో పాటుగా పలు రియాలిటీ షోస్ లో న్యాయ నిర్ణేతగా కూడా చేస్తున్నారు. హీరోయిన్ గా అయితే ప్రస్తుతం తనకి ఎలాంటి అవకాశాలు లేవు.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలేసుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్ల 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# సికందర్ మూవీ రివ్యూ అండ్ రేటింగ్


రాజ్‌కోట్ రాజవంశానికి చెందిన సంజయ్ రాజ్‌కోట్ అలియాస్ సికందర్ అలియాస్ రాజాసాబ్ (సల్మాన్ ఖాన్), రాణి సాయిశ్రీ (రష్మిక మందన్న) అన్యోన్య దంపతులు. తమ ప్రాంతంలోని ప్రజలను కంటికి రెప్పలా చూసుకొంటారు. మంత్రి ప్రధాన్ (సత్యరాజ్)తో వైరం కారణంగా సాయిశ్రీ మరణిస్తుంది. అయితే తన కోరిక మేరకు ముగ్గురికి ఆమె అవయవదానం చేస్తుంది. అయితే అవయవదానం పొందిన వారికి మంత్రి ప్రధాన్ నుంచి ముప్పు ఏర్పడుతుంది. అయితే ఆ ముగ్గురు జీవితాల్లో ఉన్న సమస్యలు, మంత్రి అనుచరులు దాడిని అడ్డుకొనేందుకు సికందర్ ముంబైకి వెళ్తాడు.


మంత్రి ప్రధాన్ కొడుకు అర్జున్‌తో సికందర్ గొడవ ఏమిటి? తన కొడుకుతో గొడవ పడిన సంజయ్‌తో మంత్రి ఎలా ప్రతీకారం తీర్చుకోవాలనుకొన్నాడు? సాయిశ్రీ ఎలా చనిపోయింది? అవయవదాన గ్రహీత వైదేహీ (కాజల్ అగర్వాల్)కు ఉన్న సమస్య ఏమిటి? మిగితా ఇద్దరు ఆర్గాన్ డొనేషన్ తీసుకొన్న వారికి ఏర్పడిన ప్రమాదానికి సికందర్ ఎలా అడ్డుగా నిలిచాడు. మంత్రి ప్రధాన్ కొడుకు అర్జున్ పరిస్థితి ఏమైంది? మంత్రి ప్రధాన్‌కు ఎలాంటి గుణపాఠం చెప్పాడు? అనే ప్రశ్నలకు సమాధానమే సికందర్ మూవీ సినిమా కథ.

దర్శకుడు ఏఆర్ మురగదాస్ గతంలో కూడా సామాజిక అంశాలను ఇతివృత్తంగా చేసుకొని సోషల్ రెస్పాన్సిబిలిటీతో సినిమాలను అందించారు. సల్మాన్ లాంటి స్టార్ హీరోను టార్గెట్ చేసుకొని అవయవదానం గురించి ప్రేక్షకులకు అవగాహన కల్పించే విధంగా సల్మాన్ ఇమేజ్‌కు తగిన కథను రాసుకొన్నాడు. అయితే కథను బలమైన సన్నివేశాలు రాసుకొనే క్రమంలో ఆయన ట్రాక్ మిస్ అయ్యాడనే ఫీలింగ్ కలుగుతుంది. మంత్రి, ఆయన కొడుకుతో వైరం అనే పాయింట్‌ను ఈ కథలోకి జొప్పించడమే మైనస్‌గా మారింది. రాజవంశానికి చెందిన రాజాసాబ్.. తలచుకొంటే ఏదైనా చేయగలడు. కానీ ఆ క్యారెక్టర్‌కు ఉన్న స్ట్రెంగ్త్‌ను సరిగా ఉపయోగించుకోలేకపోయాడనే ముమ్మాటికి నిజం. సల్మాన్ ఖాన్ ఎనర్జీ, స్టార్‌డమ్‌ను క్యాష్ చేసుకోవడంలో మురగదాస్ పూర్తిగా విఫలమయ్యాడని చెప్పవచ్చు. ఇక సల్మాన్ ఖాన్ రాజాసాబ్‌గా తన స్టైల్, ఎనర్జీ, ఇమేజ్‌కు తగినట్టుగానే ఫ్యాన్స్‌కు పండగ వాతావరణాన్ని తెచ్చిపెట్టాడనే చెప్పాలి. కానీ సల్మాన్ పాత్ర చూస్తే కింగ్ సైజ్ క్యారెక్టర్ మాత్రం కాదు. రష్మిక యువరాణిగా గ్లామరస్‌గా కనిపించింది. కానీ రష్మిక బాక్సాఫీస్ జోష్‌కు అడ్డుకట్టపడిందనే చెప్పాలి. కాజల్ అగర్వాల్ చాలా నాసిరకమైనా పాత్రకే పరిమితమైంది. ఎలాంటి స్కోప్ లేని వైదేహీ పాత్రలో కనిపించింది. సత్యరాజ్, ప్రతీక్ బబ్బర్, శర్మాన్ జోషి పెద్దగా ప్రాధాన్యం పాత్రలే అనిపిస్తాయి.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. సల్మాన్ ఖాన్ స్టార్‌డమ్‌కు తగినట్టుగా పాటలు ఉన్నాయి. ఈ సినిమాలో యాక్షన్ డ్రామాతోపాటు డైలాగ్స్ డ్రామా కూడా ఎక్కువగానే ఉంది. కొన్ని చోట్ల డైలాగ్స్ గుండెను తాకుతాయి. తిరు సినిమాటోగ్రఫి, సంతోష్ నారాయణ్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ బాగుంది. సినిమా కథకు తగినట్టుగా సాజిద్ నాడియావాలా గ్రాండియర్‌గా నిర్మించారు. ప్రొడక్షన్ వాల్యూస్ బాగున్నాయి. కానీ కంటెంట్ వాల్యూస్ లేకపోవడం ఈ సినిమాకు మైనస్. ఇంకాస్త కంటెంట్ మీద ఫోకస్ పెట్టి ఉంటే.. బెటర్ రిజల్ట్ వచ్చి ఉండేదనిపిస్తుంది.

ఆర్గాన్ డొనేషన్, లవ్, ఎమోషన్స్ అంశాలను జోడించి సల్మాన్ ఖాన్ స్టార్ వాల్యూకు తగినట్టుగా రూపొందించిన సినిమా సికందర్. పక్కా మాస్ ఎంటర్‌టైనర్. ప్రేక్షకుడి ఈ సినిమా నుంచి క్రేజీగా తీసుకెళ్లే అనుభూతులు ఏమీ లేవనే చెప్పాలి. హిందూ రిలేటేడ్ సీన్లలో సల్మాన్ ఫెర్ఫార్మెన్స్ బాగుంది. ఎలాంటి అంచనాలు లేకుండా వెళ్తే మాస్ అంశాలు మెప్పిస్తాయి. సల్మాన్ ఫ్యాన్స్‌కు మాత్రం ఏ విధమైనా నిరాశ ఉండదు. కాకపోతే సికందర్.. బాలీవుడ్ సినిమాకు తక్కువ.. సౌత్ సినిమాకు ఎక్కువగా ఉంది అనిపిస్తుంది.



PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com